మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఏడుపాయల్లో భక్తుల సందడి



**పాపన్నపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు సమర్పణ, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్ కుమార్, లక్ష్మీనారాయణ, ప్రతాపరెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్ తదితరులు తగు సౌకర్యాలు కల్పించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ పండితులు శంకర్‌శర్మ, పార్థివ శర్మ, మురళీధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## యువకున్ని సత్కరించిన వైస్ చైర్మెన్ అనిత

**హుస్నాబాద్‌టౌన్, అక్టోబరు8, ప్రభాతవార్త** హుస్నాబాద్ పట్టణంలోని నాలుగవ వార్డు కాశ కాలనీకి చెందిన షేక్‌బాబా ఇటీవల విడు దలైన పోలీస్ నియామక ఫలితాలలో సిద్దిపేట జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్(ఎఆర్)లో ఉద్యోగం సాధించిన నేపధ్యంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి వారి ఇంటికి వెల్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన బాబాను సత్కరిస్తున్న వైస్ చైర్మెన్



మంత్రి హరీష్‌రావును కలిసి వనతి పత్రం అందచేస్తున్న టీబేస్ నాయకులు

## ఆర్థిక మంత్రిని కలిసి టీబేస్ నాయకులు

**జహీరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైదరాబాద్‌లో టీబేస్ నాయకులు కలుసుకుని ఆదివారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా టీబేస్ నాయకులు మాట్లాడుతూ టీబేస్ సంఘానికి ఓడి సౌకర్యం కల్పించాలని, అడక్వాసీ పధాన్ని తొలగించాలని, సంత్ సద్గురు శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించాలని ఆర్థిక మంత్రికి వినతి పత్రం అందించినట్లు టీబేస్ రాష్ట్ర అధ్యక్షులు పిపి రాథోడ్, ప్రధాన కార్యదర్శి తులసీ రామ్ రాథోడ్, గౌరవ అధ్యక్షులు మోహన్ సింగ్‌లు తెలిపారు. ఎస్‌సి, ఎస్టీ ఉద్యోగుల పోదన్నతుల్లో రిజర్వేషన్ అమలులో లోపభూయిష్టంగా ఉన్న అడక్వాసీ పదాన్ని తొలగించి ప్రతి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో టీ బేస్ జిల్లా అధ్యక్షులు మంజ్యానాయక్, ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌవాన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోవర్ధన్ రాథోడ్, కాశీనాథ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రు రాథోడ్, దేవి సింగ్ రాథోడ్, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు మాఘ్యూ నాయక్, ప్రధాన కార్యదర్శి రంజిత్ నాయక్, జోగిపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రాథోడ్, పటాన్‌చెరు అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి తావుర్యానాయక్, డాక్యానాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు మరిన్ని సేవలు అందించాలి
### -జిల్లా కలెక్టర్ రాజర్షిషా



భాగ్యనగర్ పరిశ్రమ ప్రతినిధులను అభినందిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

**శివ్వంపేట, అక్టోబర్8 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం శభాష్‌పల్లి గ్రామ శివారులో గల భాగ్యనగర్ కాపర్ పరిశ్రమ యాజమాన్యం గ్రామాలకు అందిస్తున్న సేవలు సంతోషకరంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అభినందించారు. శభాష్‌పల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల భాగ్యనగర్ కాపర్ పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులు గ్రామంలో ఇప్పటి వరకు మూడు త్రాగునీటి బోర్లు, మూడు మినరల్ వాటర్ ట్యాంకులు, ప్రాథమిక పాఠశాల విద్యా వాలంటీర్‌కు నెలకు 9 వేల రూపా యలు అందించడంతో పాటు నూతనంగా వైకుంఠ రథాన్ని అందజేయడంతో శనివారం సాయంత్రం కలెక్టర్ రాజర్షిషా పరిశ్రమ ప్రతినిధులు రాకేష్ అగర్వాల్, వీరభద్రరావులను శాలువాలతో ఘనంగా సాన్మనించారు. పరిశ్రమ ప్రతినిధులు అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని, పరిశ్రమ ప్రతినిధులు ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, సర్పంచి రంగవల్లి పార్వతి సత్యం, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ బానోత్ రవినాయక్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో విద్యార్థిని నందిని

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్8 ప్రభాతవార్త:** ఈ నెల 9 నుండి 11 వరకు న్యూఢిల్లీలోని ఇంధిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఇన్స్‌పైర్ మనాక్ ప్రదర్శ నలో జెడ్పీహెచ్‌ఎస్ నాగ్సాన్‌పల్లి విద్యార్థిని నందిని పాల్గొనబోతుందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నెలలో నిర్మల్ పట్టణం లో నిర్వ హించిన రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో నందిని ప్రదర్శించిన అడ్జస్టబుల్ గ్యాస్ స్లవ్ ఫ్లాట్ ఫారం ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైందని, రాష్ట్ర మంది ఇంద్రకరణ్‌రెడ్డి చేతలు మీదుగా ప్రశంసా పత్ర అందు కోవడం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు గుర్తింపు తేవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆకాంక్షించారు.

## ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం
### -మాల మహానాడు జాతీయ నాయకుడు శ్రీనివాస్

**గజ్వేల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న జ్ఞానమాల ఎనిమిదవ కార్యక్రమాన్ని గజ్వేల్‌లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. నేడు భారతదేశం ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తుందంటే దానికి బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించినటువంటి ఓటు అని పేర్కొన్నారు. ప్రతి పేద వాడి నుంచి మొదలుకొని ఉన్నత స్థానాల వరకు ఒకటే ఓటు, ఒకటే విలువ అని అన్నారు. అంబేద్కర్ చేసినటువంటి త్యాగమే ఈరోజు ప్రజాస్వామ్యాన్ని ప్రజల చేత ఎన్నుకోబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నాయిని యాదగిరి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు చిప్పల యాదగిరి, నీరుడి స్వామి, తిర్మలాపూర్ ఎంపిటిసి బండారు దేవేందర్, సాహసం జిల్లా అధ్యక్షుడు కొడకండ్ల నర్సింలు, మాల మహానాడు జిల్లా నాయకుడు గాలెంక శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరనున్న ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** సామాజిక ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్ సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరనున్నారు. ఆదివారం పట్టణంలోని తన కార్యాలయంలో ముఖ్య నాయకులతో సదీర్ఘంగా చర్చించిన అనంతరం బిజెపిలో చేరేందుకు తుది నిర్ణయం తీసుకు న్నారు. గత రెండు నెలల క్రితమే ఢిల్లీ వసంత్ బిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం పాఠకులకు విధి తమే. జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి ఎమ్మెల్యే టికెట్‌ను ఆశించి బిఆర్ఎస్‌లో చేరిన ఢిల్లీ వసంత్‌కు సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకే పార్టీ అధిష్టానం అవకాశం కల్పించడంతో ఢిల్లీ వసంత్ నిరాశకు లోనయ్యారు. సోమవారం మధ్యాహ్నం హైద్రాబాద్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి సమక్షంలో ఢిల్లీ వసంత్ బిజెపి తీర్థం పుచ్చుకోనున్నారు.

# ఢిల్లీలో రెడీ అవుతున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ

**జిల్లాలోని ఆశావహుల్లో టెన్షన్..టెన్షన్**

**ఢిల్లీలో పార్టీ పెద్దలు చుట్టూ చక్కర్లు**

**హుస్నాబాద్ పొన్నం ప్రభాకర్, గజ్వేల్ నర్సారెడ్డికి దక్కే ఛాన్సు..?**

**తలనొప్పిగా మారిన సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాలు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఢిల్లీ పార్టీ అధిష్టానం పెద్దలు(స్క్రీనింగ్ కమిటీ) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తుండడ ంతో జిల్లాలో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అశావహుల గుండెల్లో టికెట్ దక్కుతుందా లేదా అన్న టెన్షన్ మొదలైంది. పార్టీ అధిష్టానం పెద్దలు టికెట్ల కేటాయింపు ప్రక్రియను ఓ కొల్కి తెస్తుండడంతో అశావహులు టికెట్ దక్కించుకోవవానికి ఢిల్లీ లో చక్కర్లు కొడుతున్నారు. ఎలాగైనా టికెట్ దక్కించుకొని బరిలో నిలువాలని అశావహులు నమ్ముకున్న బడా నాయకుల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఎన్నాడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ అశించే వారు దరఖాస్తు చేసుకోవడానికి ఫీజు విధించినప్పటికీ జిల్లాలో అశావహులు పెద్ద సంఖ్యలోనే దరఖాస్తులు చేసుకున్నారు. సిద్దిపేట నుంచి 15 మంది టికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా పరిశీలన కోసం ఢిల్లీ పెద్దల దగ్గరికి మాత్రం మూడు పేర్లు వెళ్లినట్లు తెలుస్తుంది. దరిపల్లి చంద్రం, గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి), పూజల హరికృష్ణ, డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, భవానిరెడ్డిలతో పాటు పలువురు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. పార్టీ అధిష్టానం పరిశీలనకు దరిపల్లి చంద్రం,



గూడూరి శ్రీనివాస్, పూజల హరికృష్ణ, డాక్టర్ సూర్యచంద్రవర్మ పేర్లు వెళ్లినట్లు సమాచారం. ఇందులో చివరగా దరిపల్లి చంద్రం లేదా గూడూరి శ్రీనివాస్ ఎవరికో ఒక్కరికి టికెట్ దక్కనున్నట్లు తెలుస్తుంది. గజ్వేల్ నియో జకవర్గం నుంచి డీసీసీ అధ్యక్షులు తూకుంట నర్సా రెడ్డి, జశ్వంతరెడ్డితో పాటు మరి కొంత మంది అశావహులు దరఖాస్తులు చేసుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి డీసీసీ అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి పేరు దాదాపు ఖరారు అయ్యే అవకాశ ం ఉన్నట్లు తెలుస్తుంది. దుబ్బా కలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, కత్తి కార్తీక, పన్యాల శ్రావణ్‌కు మార్‌రెడ్డిలతో పాటు మరి కొంత మంది అశావహులు దరఖాస్తులు చేసుకున్న విషయం తెలిసిందే!. దుబ్బాక నియోజకవర్గం నుంచి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి లేదా పన్యాల శ్రావణ్‌కుమారెడ్డికి టికెట్ దక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. హుస్నాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రవీ ణ్‌రెడ్డి, మాజీ ఎ ంపి పొన్నం ప్రభాకర్‌లు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. హుస్నాబాద్‌లో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌రెడ్డికే టికెట్ దక్కే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. మొదటి విడత ప్రకటించే లిస్టులో జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్ నియోజవర్గాలకు చెందిన అభ్యర్థుల పేర్లు ఉండనున్నట్లు సమాచారం. సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల టికెట్ కేటాయింపు పార్టీ అధిష్టానం పెద్దలకు పెద్ద తలనొప్పిగా మారడంతో అభ్యర్థుల పేర్లను రెండో విడతలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మొదటి విడతనో లేదా రెండో విడతనో ఎదో ఒక విడ తలో తమ పేరు ఉంటే చాలు అని అశావహులు ఉత్కం ఠతతో ఎదురు చూస్తున్నారు. కొంత మంది అశావహులు టికెట్ దక్కించుకోవడానికి ఢిల్లీలో మకం వేసి పార్టీ పెద్దల చుట్టు చక్కర్లు కొడుతున్నారు. పార్టీ పెద్దలు ఎవరిని కరుణస్తారో ఎవరికి మొండి చెయ్యి చూపుతారో వేచి చూద్దాం మరి.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి

**చిన్నకోడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్ శివారులోని రంగనాయక సాగర్‌లో ఆదివారం వారు ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 లక్షల 20 వేల చేపలు, 6 లక్షల 60 వేల రొయ్యలను ప్రభుత్వం సబ్సీడిపై మత్స్యకారులకు అందిస్తుందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సిద్దిపేట జిల్లా ఇతర ప్రాంతాలకు చేపలను ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందన్నారు. రంగనాయకసాగర్‌తో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

మండల పరిధిలోని చంద్లాపూర్, మైలారం గ్రామాల్లో సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలు ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. చంద్లాపూర్, మైలారంలో రెడ్డి, రజక, ముదిరాజ్ సంఘాల భవనాల నిర్మాణాలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్లాపూర్ గ్రామానికి జాతీయస్థాయిలో అవార్డు రావడంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు పాత్ర కీలకంగా ఉందన్నారు. జాతీయస్థాయిలో గ్రామానికి పేరు రావడం సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వేలేటీ రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, ఇట్టబోయిన శ్రీనివాస్, ఉమేష్‌చంద్ర, కనకరాజు, సదానందంగౌడ్, కొండం రవీందర్‌రెడ్డి, పాపాయ్య, వెంకటేశం, చంద్రకళరవిగౌడ్, ఎల్లయ్య, దుర్గారెడ్డి, వెంకటరెడ్డి, బాలయ్య, వేణు, రాజు, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన మహిళ సమాఖ్య భవనం

## నేడు సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు పర్యటన

**పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు**

**అందుబాటులోకి రానున్న వృద్ధాశ్రమం-మహిళ సమాఖ్య భవనం**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో అనాథలు..అభాగ్యులకు అండగా నిలువడానికి రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని రూ. కోటి ప్రభుత్వ వృద్దాశ్రమన్ని నిర్మించారు. కన్న కొడుకులు దూరమై మరో వైపు అర్థిక స్థోమత వెంటాడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అలంబన కరువై అలమటిస్తున్న అనాథలు..అభాగ్యులకు అండగా అత్మీయ భరోసాగా ప్రభుత్వం వృద్దాశ్రమలను నిర్మిస్తుంది. అందులో భాగంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్రంలోనే మోడల్‌గా వృద్దాశ్రమంను నిర్మించారు. సిద్దిపేట-హుస్నాబాద్ రోడ్డులో ఒక ఎకరం స్థలంలో అద్భుంతగా వృద్ధాశ్రమం నిరి ్మంచారు. ఈనెల 9న మంత్రి చేతుల మీదగా వృద్దాశ్రమం ప్రారంభించడానికి అధికారులు సిద్ధం చేశారు. పేద, అర్థిక, స్థోమత లేని అనాథులుగా ఉన్న వృద్దులకు ఎంతగానో మేలు చేస్తుందని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. కోటి రూపాయాలతో నిర్మించిన వృద్దాశ్రమం వృద్దులకు వారి బాధలను మానసిక ఒత్తిడిని మరిపించే అనంద నిలయంగా మారుతుందని పేర్కొన్నారు. ఇంటి గొప్పసేవ చేసే సందర్భం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు.

**మహిళలకు శిక్షణ, స్వయం ఉపాధి**

మహిళలకు స్వయం ఉపాధి, శిక్షణ ఇచ్చేందుకు సిద్దిపేటలో మహిళ ప్రాంగణం మంత్రి హరీష్‌రావు చొరవతో మిట్టపల్లి పరిధిలో రూ.50 లక్షల తో అద్భుతంగా నిర్మించారు. మహిళ భవనంను ఈనెల 9న మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. అలాగే ఎల్లుపల్లిలో రూ. 4 కోట్లతో నిర్మించిన జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోనే తొలి మహిళా సమాఖ్య భవనాన్ని సిద్దిపేటలో నిర్మించారు. భవనంలో మహిళ సంఘాలకు శిక్షణ, ఉపాధి కార్యక్రమాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు.

## బిజెపిని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలి

**నర్సాపూర్, అక్టోబర్ 8.ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని భూత్ స్థాయి నుండి భలోపేతం చేయాలని బిజెపి మెదక్ పార్లమెంటరీ ఇంచార్జి కర్నాటక బిజెపి నాయకులు ఈశ్వర్‌సింగ్ రాథోడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్‌అసెంబ్లీ స్థాయిలోప్రధాన మంత్రి ఆవాజ్ యోజన లో బాగంగా పెద్దచింతకుంట లోగల ఓ పంక్షన్ హాల్‌లో బిజెపి అసెంబ్లీస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈశ్వర్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని గ్రామగ్రామాన భూత్ స్థాయి నుండి భలోపేతం చేయాలన్నారు. ఈమేరకు ప్రతి కార్యకర్తబిజెపి పార్టీ పటిష్టవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈమేరకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ గడ్డ పై కాషాయం జెండాను ఎగురవేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, మురళీయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, రఘువీర్‌రెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్, కౌన్సిలర్‌లు బుచ్చేష్‌యాదవ్, గోద రాజెందర్, ఎరుకలి యాదగిరి, వెల్మెకన్నె సర్పంచ్ రాజెందర్, సతీష్, వివిద మండలాల బిజెపి అధ్యక్షులు. శక్తి కేంద్రం ఇంచార్జీలు భూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



పెద్దచింతకుంటలోని ఓ పంక్షన్ హాల్‌లో జరిగిన బిజెపి అసెంబ్లీస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తదితరులు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి**



లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, అక్టోబర్8 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ముచ్చటగా మాడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం వెల్దుర్తి మండల పరిధిలోని బండపోచాన్‌పల్లిలో 200 మెట్రిక్ టన్నుల గోదాం, శెట్టిపల్లి కళాన్‌లో 1500 మెట్రిక్ టన్నుల గోదాం, మండల కేంద్రమైన వెల్దుర్తిలో దుకాణాల సముదాయం, డీసీసీబీ నూతన భవనం, దామరాంచలో 200 మెట్రిక్ టన్నుల గోదాంలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, డీసీసీబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిలు ప్రారంభించారు. అలాగే ఉప్పు లింగాపూర్‌లో లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను, మహిళలకు బతుకమ్మ చీరలను, యువకులకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీతో పాటు రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంట్ లాంటి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలకు ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలన సాగిస్తారని, ప్రజలందరి దీవెన కేసీఆర్‌కు ఉండాలన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతీకైన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ సంతోషంగా జరుపుకునేందుకు చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వమే ఇండ్లను నిర్మించి ఇస్తుందన్నారు. ఉప్పు లింగాపూర్ 50 డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. డీసీసీబీ బ్యాంక్ ద్వారా రైతులకు అన్ని రకాల సవేలు అందిస్తున్నామని చైర్మన్ చిట్టిదేవేందర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తరువాతర 2,100 కోట్ల మేర రుణాలు ఇస్తున్నామన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఏటీఎం సెంటర్‌ను ప్రారంభిస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల చదవుల కోసం ఎడ్యుకేషన్ లోన్, ఇతర లోన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. యావత్తు దేశ ప్రజలందరూ కేసీఆర్‌ను అభినందిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆముద ఆంజనేయులు, నర్సింలు, శ్రీధర్‌గుప్త, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేరా మట్టి మేరా దేశ్ విజయవంతం చేయాలి

**తొగుట, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్రమోడీ తలపెట్టిన మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా అదివారం మండల పరిధిలోని రాంపూర్ మాదావనంద శారదపీఠంలో కలశం పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూరెడ్డిగారి విభీషణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి పిలుపు మేరకు మేరా మట్టి..మేరా దేశ్..అనే కార్యక్రమాన్ని కేంద్ర మంత్రివర్యులు, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావుల అదేశాల మేరకు రాంపూర్ కోటిలింగాల దేవాలయంలో నిర్వహించినట్లు తెలిపారు. దేశం కోసం పని చేసి అమరులైన వారి జ్ఞాపకార్థం నరేంద్రమోడీ అధ్వర్యంలో అమృత



కలశం పూజ అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

వారోత్సవాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మట్టి సేకరించడం జరుగుతుందన్నారు. మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రధాన మంత్రి మోడీకీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, పరమేష్, నరసింహారెడ్డి, కళ్యాణదాస్, సిద్దల రాజశేఖర్, అంజనేయులు, రాజు, సత్యం, గోపాల్‌రెడ్డి, మహేష్, బాలయ్య, శ్రీనివాస్, సాగర్, నరేందర్, బాలరాజు, ప్రవీణ్, మురళి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు తెలంగాణలో ఎలా సాధ్యం: ఎమ్మెల్యే దానం



ఫిల్మ్‌నగర్‌లో వికలాంగులు, షాదిముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కార్పోరేటర్ సంగీత, తహసిల్దార్ అనితరెడ్డిలతో కలిసి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల లో అమలుకు నోచుకోని ఆరు పథకాల గ్యారంటీ అమలు పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ పార్టీ పన్నుతున్న కుయుక్తులను ప్రజలు నమ్మరని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. పక్క రాష్ట్రంలో కాం గ్రెస్ ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదని, ఆ పార్టీ నాయకులు చెప్పేవన్నీ పచ్చి అబద్దాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ ధ్వజమెత్తారు. ఫిలింనగర్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు పెన్షన్, షాదిముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కడు దయనీయమైన పరిస్థితుల్లో కాంగ్రెస్ పాలన ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్‌గా ఏర్పడిందని ఎమ్మెల్యే దానం గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మాట ఇస్తే మడమ తిప్పరని, దేశంలోనే అత్యంత విశ్వసనీయతగల నాయకుడు కెసిఆర్ అని పొగడ్తలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో 18 బస్తీల సంక్షేమ అధ్యక్షుడు మామిడి నార్సింగ్‌రావు, భారాస నాయకులు శ్రీనివాస్‌యాదవ్, జావేద్ అహ్మద్, వెంకట స్వామి, నాగరాజు, వెంకటేష్, దేవరకొండ సూరి, రాజు, జాగృతి శ్రీనివాస్, కార్యకర్తలు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రవాణా రంగ కార్మికుల డిమాండ్లను అమలు చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బైరగోని రాజుగౌడ్

సైఫాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త: గత దశాబ్ధకాలంగా తెలంగాణ ప్రభుత్వం రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కారించడంలో విఫలం చెందిందని, ఇందుకు వ్యతిరేకంగా ఈ నెల 15న 'చలో ఇందిరాపార్కు' పేరిట భారీగా ధర్నా నిర్వహిస్తున్నామని తెలంగాణ మోటార్ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్స్ యూనియన్ తెలిపింది. పది రోజుల్లోగా ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలను పెంచకపోతే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడిస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బైరగోని రాజుగౌడ్, వ్యవస్థాపక అధ్యక్షుడు దూసరి రాజుగౌడ్, బోంగు రవిగౌడ్ తదితరులు ఈ ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఆటో, మోటారు రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి తగినన్ని నిధులు కేటాయించాలని, యాక్సిడెంటల్ బీమా 5 లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని, సాధారణ మరణాలకు, అంగవైకల్యానికి కూడా వర్తింపజేయాలని, పెంచిన గ్రీన్ ట్యాక్స్‌ను, క్యాటర్లి రోడ్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని, డ్రైవర్లను దోచుకుంటున్న ఓలా, ఉబర్, ర్యాపిడ్ సంస్థలను నిషేధించి, ప్రభుత్వమే ఒక యాప్‌ను తయారుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు బిక్షం, భరత్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న బిఆర్ఎస్‌ను గెలిపించాలి : లాస్య



8వ వార్డు బొల్లారంలో ఆదర్శ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

అడ్డగుట్ట, అక్టోబర్ 8 ప్రభాతవార్త: అన్నివర్గాల ససంక్షేమం కోససం రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. ఆదివారం 8 వార్డులోని ఆదర్శ నగర్, అంబేద్కర్ నగర్, బొల్లారం పరసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపిస్తేనే రాష్ట్రం, కంటోన్మెంట్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అందు వల్ల ప్రతి ఓటర్ కారు గుర్తుకు ఓటు వేయాలయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు ససభ్యులు లోకనాధం, నళిని కిరణ్, బోయిన్‌పల్లి మార్కెట్ వైసస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఖదీర్ వన్, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి**



ఆయుష్మాన్ భారత్ కార్డ్ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్న బండారు విజయలక్ష్మి

ధర్నాచౌక్, అక్టోబర్ 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకురాలు, అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి అన్నారు. ఆదివారం కవాడిగూడలోని బండమైసమ్మ కమ్యూనిటీహాల్ నందు ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు కార్యక్రమం బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు స్థానిక కార్పొరేటర్ రచనశ్రీతో కలసి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**మండలపు అంజయ్యకు నివాళులు:** రజక జాతి పిత, ఆంధ్ర ప్రదేశ్ రజక అభివృద్ధి సంఘం మాజీ చైర్మన్ స్వర్గీయ మండలపు అంజయ్య విగ్రహానికి అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రజకుల అభివృద్ధికోసం నిరంతరం పోరాడిన అంజయ్య సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రచనశ్రీ, స్థానిక బీజేపీ నేతలు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**జూబ్లీహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి**



బోరబండ సైట్ 3లో పాదయాత్రలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 8, ప్రభాతవార్త : ప్రజా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని జూబ్లీ హిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం బోరబండ ఎస్ఆర్ ఆర్‌పురం సైట్ 3లోని పేదల గృహ సముదాయంలో డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రజా పాదయాత్రను నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఈప్రాంతంలో తాము చేసిన అభివృద్దే తప్పా ఎలాంటి అభివృద్ధి కనబడటం లేదని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. అడుగడుగున మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.అశోక్, కబీర్, లియాకత్ ఆలీ, సుశీల్ కుమార్, తిరుపతి, రెడ్డమ్మ, ధనవీర్, అమర్, కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.



మారేడ్‌పల్లిలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ ముఖ్య నేతలతో సమావేశమైన ప్రతినిధులు ఏబేలు సంకి రవిందర్ తదితరులు

## రాజకీయ పార్టీలకు అతీతంగా వికాస్ మంచ్ కృషి : ఏబేలు, సంకి రవిందర్

కంటోన్మెంట్, అక్టోబర్ 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రాంతాల అబివృద్ధికి, జిహెచ్ఎంసి విలీనం అయ్యేంత వరకు రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి కట్టుగా వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు, ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబులు తెలిపారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని వికాసస్ మంచ్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేససి పలు అంశాలపై చర్చించారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాలుగు అంశాలపై అమలైయ్యే విధంగా పోరాటం చేయాలన్నారు. ప్లానింగ్ కమిటీ, మేనీ ఫెస్టో కమిటీ, సోషల్ మీడియా కమిటీ, ఓటర్ అవెర్నెస్ వంటి అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ వారితో మమేకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వికాసస్ మంచ్ ప్రతినిధులు ప్రభుగుప్త, మహ్మద్ ఫసీ, అరుణ్ యాదవ్, అంబాల శ్రీనివాస్, అశోక్ ముదిరాజ్, వెంకట్ రావ్, ప్రవీణ్, గజ్వేల్ అరుణ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అతితక్కువ ఖర్చుతో విదేశీ వైద్య విద్య




వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన విద్యాకుమార్

హైదరాబాద్, అక్టోబరు 8,ప్రభాతవార్త: నీట్‌పరీక్షల్లో ఉత్తీర్ణులై దేశంలో వైద్యవిద్యలో సీట్లు రాని విద్యార్థులకు కజకిస్తాన్‌లో వైద విద్యను చదివేందుకు అవకాశం కల్పిస్తున్నామని జివికె బ్రదర్స్ ఎడ్యకేట్ డైరెక్టర్, కాస్పియన్ విశ్వవిద్యాలయం వైస్-డీన్ విద్యాకుమార్ అన్నారు. ఆదివారం శివం రోడ్డులో జివికె వార్షికోత్సవం సందర్భంగా వైద్య విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో విద్యవిద్య చదువుతున్న పేదవిద్యార్థులకు జివికె ద్వారా తక్కువ ఖర్చుతో వైద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశంనుంచి వచ్చే విద్యార్థులు విద్యనందించడంతో పాటు పలురకాల ప్రత్యేక తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఆయన సన్మానించారు.

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న బిజెపి ప్రభుత్వం



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు డి.ఆనంద్ గుప్తా

చార్మినార్, అక్టోబరు 8 ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.ఆనంద్ గుప్తాఅన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ఆదివారం బహదూర్‌పుర నియోజకవర్గం దూద్‌బౌలిలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు ఆనంద్ గుప్తా, బహదూ ర్‌పుర నియోజకవర్గం కన్వీనర్ ఎన్ ప్రశాంత్, దూద్‌బౌలి డివిజన్ బిజెపి అధ్యక్షులు నిరంజన్ కుమార్, బిజెపి నాయ కులు ధర్మతేజ, నరేష్, చిట్టు, సువింత్, ప్రమోద్ పాల్గొన్నారు.

## సంగీతానికున్న ప్రాశస్త్యం ప్రాముఖ్యత మరేకళకు లేదు

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**




రవీంద్రభారతి, అక్టోబరు 8 ప్రభాతవార్త : కళలోకెల్లా సంగీతం ఒక ప్రత్యేకతను, స్థానాన్ని సంతరించుకొందని, సంగీతంలో మానసిక మనోల్లాసామే కాక ఎన్నో వ్యాధుల నుండి ఉపశమనం, ఆరోగ్యం, మనస్సులను కదిలించే శక్తివంతమైన సాధనంగా అన్నివిధాల నిరూపింపబడిందని, సంగీతానికున్న ప్రాశస్త్యం, ప్రాముఖ్యత, ప్రత్యేక మరేకళకు లేదని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి.రమణాచారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ప్రఖ్యాత సంగీత విద్వాంసురాలు పి.పద్మావతి త్యాగరాజు సమర్పణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం రాత్రి పి.పద్మావతి త్యాగరాజు, శిష్యబృందం ఎ.లక్ష్మీప్రసన్న, రాజ్యలక్ష్మి అయ్యర్, పాలపర్తి శ్రీనిధి, పూజ్యం వైదేహీ, పాలూరి సాయి శ్రీయ తదితరుల విష్ణు పల్లకి సేవా ప్రబంధం సంగీత రూపకం వీనుల విందుగా విచ్చేసిన అశేష సంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను కావించి సంగీతలోకంలో విహరింపజేసింది.

## మహనీయులే ఆదర్శంగా పార్కులకు వారి పేర్లు పెట్టాం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని బాలాజీ నగర్, కెపిహెచ్‌బి డివిజన్‌లలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా మొత్తం 5కోట్ల 50లక్షల రూపాయలతో పార్కులు అభివృద్ధి చేశామని తెలిపారు. బాలాజీ నగర్‌లోని రోడ్ నెంబర్ వన్‌లో సరోజినీ నాయుడు పార్క్, భగత్‌సింగ్ నగర్ పార్క్, అలాగే ముస్లిం గ్రేవ్‌ను ప్రారంభించారు. అనంతరం కెపిహెచ్‌బి డివిజన్‌లో క్రిస్టియన్ గ్రేవియార్డులోని వెయిటింగ్ రూమ్‌ను ప్రారంభించిన అనంతరం 7వ ఫేస్‌లోని ఎనర్జీ పార్క్‌ను ప్రారంభించారు. అనంతరం విశ్వంభర వద్ద వాటర్ ట్యాంక్, పార్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెపిహెచ్‌బి డివిజన్, బాలాజీనగర్ డివిజన్‌లోని ఒక్కొక్క పార్కు ఒక్కొక్క రకంగా తీర్చిదిద్దామని ప్రతి ఒక్కరూ పిల్లలు, పెద్దలు అందరూ తప్పకుండా చూసి వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ముందుకు వెళ్తున్నారని వారి సహాయ సహకారాలతో కూకట్‌పల్లి నియోజకవర్గంను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. అలాగే పిల్లలకు ఈ పార్కుల ద్వారా విజ్ఞానం కలుగుతుందని ఒకొక్క పార్కు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం, విజ్ఞానాన్ని అందించే విధంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, ఈఈ సత్యనారాయణ, డిఈ ఆనంద్, ఏఈ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ టికెట్ వడ్డెరులకు కేటాయించండి

**మల్లికార్జున ఖర్గేకు ఐఎన్‌టియుసి అధ్యక్షులు గుంజా శ్రీనివాస్ వినతి**



ఖర్గేను కలిసిన గుంజా శ్రీనివాస్, తిప్పన్న ఒడియారాజ్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 8,ప్రభాతవార్త: నగరంలోని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌ను బిసి వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించాలని ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజా శ్రీనివాస్ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునా ఖర్గేను కోరారు. ఈమేరకు ఆదివారం ఢిల్లీలోని ఖర్గే నివాసంలో కర్ణాటక వడ్డెర సంఘం అధ్యక్షులు తిప్పన్న ఒడియారాజ్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుంజా శ్రీనివాస్ మాట్లాడుతూ వడ్డెరసామాజిక వర్గం సంక్షేమానికి, ఓబిసిల హక్కులు సమస్యలపై అనేక పోరాటాలు చేసి పరిష్కరించడానికి కృషి చేసానని, నిత్యం నియోజకవర్గం ప్రజల మధ్య ఉండే తనకు మంచి గుర్తింపు ఉందని, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ సమ్యలపై అనేక పోరాటాలు చేసి పరిష్కారానికి కృషి చేశానన్నారు. అలాగే కుత్బుల్లాపూర్‌లో అనేక పారిశ్రావమిక వాడలు ఉన్నాయని, సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా కార్మిక నేతగా మూడు దశబ్దాలపాటు అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు, కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని కార్మికవర్గం సైతం తనవెంట ఉందని మల్లికార్జున ఖర్గేకు గుంజ శ్రీనివాస్ విన్నవించారు. అన్నిరంగాల్లో నిర్లక్ష్యానికి గురైన ఎంబిసిలకు రాజకీయం ప్రయోజనాలు కల్పించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దృష్టి సారించడం శుభపరిణామం అన్నారు. కావున కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ టికెన్‌ను బిసిసామాజిక వర్గానికి చెందిన తను కేటాయించాలని కోరగా ఖర్గే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## జీవో నెంబర్ 118 ద్వారా రెగ్యూలరైజ్ చేయాలి

**ప్రభుత్వానికి సాయిప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి**



పభుత్వం తమకు న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బాధితులు

హైదరాబాద్, అక్టోబరు 8,ప్రభాతవార్త: జీవో నెంబర్ 118 తమప్లాట్లను రెగ్యూలరైజ్ చేయాలని సాయి ప్రియ అసోసియేషన్ ఛీఫ్ అడ్వైజర్ నారగోని ప్రవీణ్, అధ్యక్షులు మహేందర్‌రెడ్డి "డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పర్వతాపూర్ గ్రామం మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తమభూమి 5నుంచి 9సర్వేనెంబర్లలో ఉండేదనికానీ కొందరు రాజకీయ నాయకులు అధికారులు కుమ్మక్కై విలేజ్ మ్యాప్‌ను మార్చి దాదాపు 350ప్లాటన్లను 10,11 సర్వేనెంబర్లలోకి మార్చి ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలుమూర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. మంత్రి కెటిఆర్‌ను కలవగా 118 జీవో విడుదల చేశారని కాజీ మేడ్చల్ జిల్లా కలెక్టర్ దాన్ని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కలెక్టర్ స్పందించి వెంటనే తమకు రెగ్యూలరైజ్ చేయాలని డిమూండ్ చేశారు. ఈసమావేశంలో అడ్వకేట్ హరిప్రసాద్, జాయింట్ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతాల్లో చర్మవ్యాధులు పెరుగుతున్నాయి

**పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల అనగాని**

హైదరాబాద్, అక్టోబరు 8,ప్రభాతవార్త: పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు ఎక్కువగా చర్మవ్యాధులకు గురవుతున్నారని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల అనగాని అన్నారు. ఈమేరకు ఆదివారం ఖాజాగూడలో నూతంగా ఏర్పాటు చేసిన డెర్మిక్ క్లినిక్‌ను ప్రముఖ యాంకర్ ఓంకార్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చర్మ వ్యాధుల్లో ప్రస్తుతం అధునిక శస్త్రచికిత్సలు నగరంలో కూడా అందుబాటులోకి వచ్చాయని ఒకప్పుడు ముంబై, చెన్నై బెంగళూరు ,ఇతర దేశాలకు వెళ్ళాల్సి వచ్చేదన్నారు. నేటి యువత మహిళలు, స్కిన్‌కేర్‌పై ఎక్కువ శ్రద్ద తీసుకుంటున్నారని అలాంటి వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అత్యాధునిక పరికరాలతో ప్రపంచ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ దీపికా నర్రా, దివ్యశ్రీ, లక్ష్మీదివ్యలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జూటూరు కీర్తిరెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త : ఇటీవల రాష్ట్ర పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణకు జాతీయ పసుపు బోర్డును ప్రకటించిన తరుణంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బిజెపి కార్యకర్తలు ప్రధాని మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భాన్ని పుర స్కరించుకుని జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి, నియోజకవర్గ నాయకులతో కలిసి ఆదివారం ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగరాజు, ప్రేమ్‌కుమార్, అట్లూరి రామకృష్ణ, విజయ్ కుమార్, కొత్త వెంకటేష్, కనకరాజు, చంద్రమోహన్, శాంతి కుమార్, కాట్రాజు, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మరో మారు ముఖ్యమంత్రిగా చెయ్యాలి

బేగంపేట అక్టోబరు 8,ప్రభాతవార్త : పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి అందించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును మరో సారి ప్రజలంతా ముఖ్యమంత్రిని చేయాలని బోయిన్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎన్ శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 2 వార్డు రసూల్‌పురా లో డబుల్ బెడ్ రూం లబ్దిదారులకు ఆయన మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఎక్కువగా నివసించే రసూల్‌పురా ప్రాంతానికి చెందిన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు రావడం వారికెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తామంతా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, గౌస్, ఉస్మాన్, ఇస్మాయిల్, అబ్దుల్, నర్సింహ, గణేష్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా

సికింద్రాబాద్, అక్టోబర్ 8 ప్రభాతవార్త: ప్రజలకు ఎలాంటి అవసరం, ఆపద వచ్చినా వారికి తాను అండగా ఉంటానని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ భరోసా ఇచ్చారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్ బర్కత్‌బస్తీలో సివరేజి పైప్‌లైన్ నిర్మాణ పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. బస్తీకి వచ్చిన మంత్రికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. బానాసంచా పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ బస్తీలో ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని చెప్పారు. బస్తీలో అర్హులైన వారందరికి దళిత బంధు, గృహలక్ష్మీ పథకం కింద ఆర్ధిక సహాయం అందేవిధంగా చూసే బాధ్యత తనదేనని ప్రకటించారు. ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని ఇక్కడి ప్రజలకు తెలిసిన విషయమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, ఈఈ సుదర్శన్, జలమండలి సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండునాయక్, బస్తీ అధ్యక్షుడు నరేష్, బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, నేతలు ప్రేమ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే పాతబస్తీ అభివృద్ధి : పుస్తె శ్రీ కాంత్



చీరలు పంపిణీ చేస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ బతుకమ్మ

చార్మినార్, అక్టోబరు 8 ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే పాతబస్తీ అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ అన్నారు. పురానాపూల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన బతుకమ్మ చీరలు మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతనగరంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అన్ని పండుగలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జూబ్లీహిల్స్ బిజెపి కార్యాలయంలో డాక్టర్ కె.లక్ష్మణ్‌ను సత్కరించిన జూటూరు కీర్తిరెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త : బిజెపి ఓబీసీ సెల్ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆదివారం జూబ్లీహిల్స్‌లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి డాక్టర్ కె.లక్ష్మణ్‌కు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం డాక్టర్ లక్ష్మణ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు సూచనలు ఇచ్చారు.

## శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం: ఎమ్మెల్యే గాంధీ

**జర్నలిస్టుల కోసం కేటాయించిన భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, అక్టోబరు 8 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసే విధంగా జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం పూర్తి తోడ్పాటును అందజేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చందానగర్‌లోని సర్వే నెంబరు 174లో 1ఎకరా స్థలాన్ని కేటాయించగా, ఆదివారం ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిధిగా హాజరై సదరు స్థలంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చందానగర్ కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డి, టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతిసాగర్‌లతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి పాల్గొన్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని అన్నారు. టియుడబ్ల్యుజె నాయకులు ఇళ్ల స్థలాల సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలం మంజూరు కోసం అధికారులతో చర్చించినట్లు తెలిపారు. కాగా శేరిలింగంపల్లిలో ఉన్న ప్రత్యేక పరిస్థితులతో ఇళ్ల స్థలం మంజూరు విషయంలో ఇబ్బందులు ఏర్పడగా, విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లానని, ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులను సమన్వయం చేసుకుంటూ శేరిలింగంపల్లి జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం కోసం ఒక ఏకరా స్థలాన్ని మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం తన పూర్తి సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. టియుడబ్ల్యుజె నాయకులు కోరిన విధంగా ప్రెస్‌క్లబ్ నిర్మాణం మీద త్వరలోనే నిర్ణయం వెలువడుతుందని అన్నారు. టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతిసాగర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్రను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తుందన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్‌లో ఎక్కడా లేని విధంగా శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం కోసం బాధ్యత తీసుకొని, స్థలం మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శేఖర్‌సాగర్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, తాజా నిర్ణయంతో దశాబ్దాల కల సాకారం అయ్యిందన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రమేష్ సాగర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో ఉన్న మొత్తం జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే మరికొంత స్థలం అవసరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు నాగమల్లేశ్వరరావు, అమృత్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్‌రెడ్డి, కోశాధికారి లక్ష్మినారాయణ, టెంమ్జు అధ్యక్షుడు సాగర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## కాంట్రాక్ట్ లెక్చరర్ల జీవితాల్లో వెలుగులు : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసి వారి జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినందుకు ఆదివారం మెదక్ పట్టణంలోని మాయాగార్డెన్స్ లో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. సభకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ పాత్ర మరువలేనిదని, ఉద్యమంలో ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులరైజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమెను లెక్చరర్లు గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం, మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్ ఆర్‌కే. శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షులు అశోక్, లెక్చరర్లు పాల్గొన్నారు.

### పద్మశాలీల సంక్షేమానికి ప్రాధాన్యం...

**మెదక్ అర్బన్, అక్టోబర్8 ప్రభాతవార్త:** పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని ఔరంగాబాద్‌లో ఆదివారం పద్మశాలి సామూహిక భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని కులాలకు సమ ప్రాధాన్యనిస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్య క్షులు బట్టి జగపతి, కౌన్సిలర్ కిషోర్, నాయకులు కృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్‌కు సన్మానం

**శివ్వంపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులోగల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీకేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం నిర్మాణానికి గాను తన వంతు సహకారం అందిస్తానని హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను పెద్దగొల్ల రాజ్యం భిక్షపతియాదవ్ ఆధ్వర్యంలో యాదవులు ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో గూడూరు సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, సూర్యకుమార్‌గౌడ్, గొల్ల యాదగిరి, కొత్తపేట వెంకటేష్‌గౌడ్, కొంతాన్‌పల్లి సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా పద్మావతి


పద్మావతిని సన్మానిస్తున్న అడ్డెల్లి రవీందర్, ఎడ్ల రమేష్

**అమీన్‌పూర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** బీజేపీ మహిళా మోర్చా పటాన్‌చెరు అసెంబ్లీ కన్వీనర్‌గా నియమితులైన అమీన్‌పూర్ మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్డెల్లి రవీందర్, ఎడ్ల రమేష్‌లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ మహిళా మోర్చా కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు ఆగారెడ్డి, బీజేపీ నాయకులు గోపి, బంటు, ప్రవీణ్, మహేందర్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం


రాయిలాపూర్ లో బిజెపి జెండా ఎగురవేస్తున్న నాయకులు

**రామాయంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో ఆదివారం బిజెపి జెండా ఎగురేయడం జరిగింది. అనంతరం రాష్ట్రానికి పసుపు బోర్డు ఏర్పాటును ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకంచేసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, మోసాలును ప్రజలకు తెలియజేయడం జరిగింది. బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గానికి చేసింది ఏమిలేదు. మండలంలో ఇంతవరకు డబుల్‌బెడ్‌రూంలు లేవు, బిసిబంధు, దళితబంధు, ఏవి అమలు చెయడం లేదు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేరు మార్చి ఈ ప్రభుత్వం చెలామని చేస్తుంది తప్ప వీళ్ల చేసింది ఏమిలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి రానున్న రోజులలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం పక్కా అని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్ళపల్లి రాజశేఖర్, నందు జనార్ధన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, మండల అధ్యక్షుడు దయానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి దిలీప్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, నిజాంపేట అధ్యక్షుడు శేఖర్, సీనియర్ నాయకులు నవాత్ రాజు, శ్రీనివాస్, శేఖర్, ప్రణయ్, కార్తిక్, రాయిలాపూర్ అధ్యక్షుడు ఏగొండ, ప్రవీణ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 8,ప్రభాతవార్త:** మండలపరిధిలోని అంబాజీపేటకు చెందిన యాదగిరి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సహాయం పంపగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు బాధిత కుటుంబసభ్యులకు అందించారు.ఆయన వెంట లింగం, బాలక్రిష్ణ, కుమ్మరి యాదగిరి ఉన్నారు. అలాగే మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని పంపగా స్వచ్ఛంద సంస్థ సభ్యులు వారికి అందించారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి...

**అల్లాదుర్గం, అక్టోబరు 8, ప్రభాతవార్త :** అల్లాదుర్గంలో డిగ్రీ కళాశాల లేక ఇంటర్ చదివిన విద్యార్థులు చదువులకు స్వస్తి పలుకుతున్నారని అందువల్ల అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న అల్లాదుర్గంలో విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే రేగోడు, పెద్ద శంకరంపేట, వట్టుపల్లి, టేక్మాల్, అల్లాదుర్గం మండలాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అభివృద్ధికి ఆమడదూరంలోఉన్న అల్లాదుర్గం సబ్ డివిజన్‌ను వెంటనే రెవెన్యూ డివిజన్ చేయాలని, అంతవరకు ఉద్యమం ఆగేదిలేదని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో పాల్గొన్నవారు గొమ్యానాయక్, గాన్యానాయక్, భూమయ్య, నాగయ్య, ఎల్లయ్య దీక్షలో పాల్గొన్నారు.


దీక్షలో కూర్చున్న జేఏసీ నాయకులు

# ఆత్మగౌరవ సభకు తరలి వెళ్లిన ముదిరాజ్‌లు


కొల్చారం నుంచి ఆత్మ గౌరవ సభకు తరలి వెళ్తున్న ముదిరాజ్‌లు


రామాయంపేట నుంచి ఆత్మ గౌరవ సభకు తరలి వెళ్తున్న ముదిరాజ్‌లు

**కొల్చారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ముదిరాజ్ ఆత్మ గౌరవ సభకు ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంతో పాటు అన్ని గ్రామాల నుండి ముదిరాజ్‌లు తరలి వెళ్లారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంగారి సంతోష్ కుమార్ ,రమేష్‌ల ఆధ్వర్యంలో మెదక్-హైదరాబాద్ ప్రధానరహదారి పై ముదిరాజ్‌లు భారీగా వాహనాల్లో ముదిరాజ్ ఆత్మ గౌరవ సభకు ముదరాజ్‌లు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లు భారీ సంఖ్యలో అన్నిగ్రామాల నుండి స్వచ్ఛందంగా ముదిరాజ్ ఆత్మ గౌరవ సభకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి నెల్లి కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ చిన్నారం ప్రభాకర్, గోపాల్, నర్సింలు, యాదగిరి, బాలరాజ్, ధనరాజ్, రమేష్, పుల్లబోయిన నర్సింలు, పెంటప్ప, సంతోషన, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేట నుంచి...**

**రామాయంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త** ముదిరాజుల ఆత్మగౌరవ సభకు రామాయంపేట ముదిరాజ్ సంఘం సభ్యులు వేలాదిగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప ముదిరాజుల సమస్యల పై ఏ ఒక్క రాజకీయ పార్టీ సైతం ఆలోచించడం లేదని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కనుక ముదిరాజులను గుర్తించి రాజకీయాలలో సముచితమైన స్థానం కల్పించకపోతే ముదిరాజుల సత్తా ఏంటో చూపిస్తామని రాజకీయ పార్టీలను హెచ్చరించారు. ఇప్పటికే గజ్వేల్, సిద్దిపేట, మరియు కామారెడ్డి జిల్లాలలో పెద్ద ఎత్తున ముదిరాజుల ఆత్మగౌరవం, ముదిరాజుల ధర్మ యుద్ధం పేరుతో అనేక కార్యక్రమాలు చేశామని ముదిరాజు యువత మరియు పెద్దలందరూ చైతన్యవంతులై ఉన్నారని కాబట్టి ఇకనైనా మీ రాజకీయ పార్టీ వంకర బుద్ది మార్చుకోకపోతే రాబోయే రోజులలో మీ సీట్లు గల్లంతవ్వడం ఖాయమని మీ పార్టీల మనుగడ దెబ్బతినడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.


మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## ముద్దాయిపేటలో మైనార్టీ కమ్యూనిటీ భవనానికి శ్రీకారం

**పుల్కల్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని ముద్దాయిపేటలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్‌కుమార్ షురూచేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అందచేస్తున్న సహకారం ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో నాయకులు, శ్రేణులు పాషా పటేల్, మక్బుల్ పాషా, సలీం పాషా, ఖిజర్ పాష, జాకిర్ పాషా, మాణయ్య, భాగయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

## నకిలీ మందుతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి


మాట్లాడుతున్న మంజీర రైతు సమాఖ్య నాయకులు

**సదాశివపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** నకిలీ మందుతో పత్తిపంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ పరిహారం అందించి ఆదుకోవాలని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ అంకెనపల్లి గ్రామానికి చెందిన రైతు మన్నె చెంద్రయ్య సర్వే నంబర్ 29ల పత్తి పంటను సాగుచేస్తున్నాడన్నారు. పంటకు సోకిన తెగులు నివారణకు శక్తి ట్రేడర్స్ మందుల దుకాణంలో ఆర్‌హెచ్‌ఐఎన్‌ఓ మందును కొనుగోలు చేసి పంటకు పిచికారి చేశాడన్నారు. మందును పిచికారిచేసిన 2 రోజులకు పంట ఎండిపోయిందని, ఫలితంగా రైతుకు50వేల రూపాయల వరకు నష్టం చోటు చేసుకుందని విచారం వ్యక్తం చేశారు. నకిలీ మందును అమ్మిన డీలర్‌పై చర్యలు తీసుకోవాలని, రైతులు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు, రైతులు జలీల్, బస్వరాజ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం


నరేంద్ర మోది చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న గోదావరి అంజిరెడ్డి తదితరులు

**రామచంద్రాపురం, అక్టోబరు 8, ప్రభాతవార్త:** బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోది చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావిరి అంజిరెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి చేసిన హామి అయిన నిజామాబాద్‌లో పసుపు బోర్డుని ఏర్పాటు హామిని అమలు చేసి చూపించారన్నారు. కార్యక్రమంలో బిజెపి రామచంద్రాపురం డివిజన్ ప్రధాన కార్యదర్శి బలరాం, రాములు యాదవ్, కకనకాజు, భూపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, జూపాల్‌రెడ్డి, పెంటారెడ్డి, భారతీ నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు గీత, ఎస్‌టి మోర్చ అధ్యక్షులు రవీంద్ర నాయక్, ఎల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్లన్నసాగర్‌లో ఎంపి పర్యటన

**తొగుట, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఈనెల 9న మండల పరిధిలోని మల్లన్న సాగర్‌లో పర్యటించనున్నారు. మల్లన్నసాగర్‌లో ఉదయం 8 గంటలకు 27 లక్షల చేపపిల్లలను విడుదల చేస్తారు. కార్యక్రమంలో మండంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు.


మాజీ ఎమ్మెల్యే చెంగల్ బాగన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీష్‌రావు

## చెంగల్ బాగన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి

**జహీరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** పేదల పెన్నిది మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చెంగల బాగన్న అని రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హీరీష్‌రావు అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని పస్తాపూర్ ఫైఓవర్ వద్ద మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చంగల్ బాగన్న విగ్రహాన్ని మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సొంత ఇల్లును సైతం కట్టించుకోకుండా పాలన చేసిన మహానుభావుడు బాగన్న అని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు ఎండి తన్వీర్, వై నరోత్తం, బిక్షపతి, డిసిఎంఎస్ చైర్మన్ ఎం శివకుమార్, వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ముదిరాజ్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, నాయకులు యం వరలక్ష్మీ, ముదిరాజ్ నాగేష్, భాస్కర్, బి దత్తాత్రి ముదిరాజ్, బాగన్న కుటుంబ సభ్యులు రాజశేఖర్, సూర్యకాంత్, అనిశమ్మ, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులుగా శ్రవణ్‌సింగ్


శ్రవణ్ సింగ్‌కు నియామకప్రతం అందచేస్తున్న దృశ్యం

**ఝరాసంగం, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన శ్రవణ సింగ్‌ను బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఆదివారం పార్టీ నాయకులు నియమక ప్రతాన్ని అందచేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ అనిల్, అసెంబ్లి కన్వీనర్‌ర సురేష్ పాటిల్, పట్టణ అధ్యక్షులు రూషబ్, సోషల్ మీడియా కన్వీనర్ హరీష్, శివ, సంపత్, వినయ్, రాజు, గురు, సాయి, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల(ఎ)లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్వచ్ భారత్ కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ రత్న ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం అదుపులో ఉంటుందన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత హి సేవ , స్వచ్ఛభారత్ కార్యక్రమాల ద్వార భారత్ దేశాన్ని ఆరోగ్యగంగా ఉంచేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటోందన్నారు. కార్యక్రమాన్ని పురష్కరించుకుని కళాశాల ఆవరణలో చెత్తా చెదారాన్ని తొలగింఇ పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ వెంకటేశం, డాక్టర్ జగదీశ్వర్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు రంజిత, పూజ, అంజలి వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**నర్సాపూర్, నర్సాపూర్‌రూరల్, అక్టోబర్ 8,ప్రభాతవార్త:** పెద్దచింతకుంట గ్రామ శివారులోని జలహనుమాన్ ఆలయంలో శనివారం శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తులు చేత ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు భక్తుల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు,హనుమాన్ దీక్షా గురుస్వామి పత్రాల యాదాగౌడ్ గురుస్వామి, గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్,ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, గ్రామ పెద్దలు బిక్షపతి గౌడ్, పత్రాల ప్రభుగౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆహ్లాద వాతావరణం కోసం పార్కులు

**-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ప్రజలకు ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా కుటుంబసభ్యులు సేదతీర్చుకునేలా అన్ని సౌకర్యాలతో పార్కులను ఏర్పాటుచేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు సాయి భగవాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్క్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహకారంతో అమీన్‌పూర్ మున్సిపాలిటీ అన్నిరంగాల్లో అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అనిరుద్‌రెడ్డి, బోయిని బాలమణి బాలరాజ్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కాలనీలో అన్ని వసతులు కల్పిస్తాం

**రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్**

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో ఏర్పడిన కేసీఆర్ కాలనీ(డబుల్‌బెడ్‌రూమ్)లో దశలవారీగా అన్ని వసతులు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన కాలనీలో రేషన్‌షాపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణానికి దూరంగా ఉన్న కేసీఆర్ కాలనీ వాసులకు ప్రతి వస్తువు కొనాలన్న ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని దశలవారీగా కాలనీ లోనే అన్ని వసతులు కల్పిస్తామన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ చౌకధరల దుకాణాన్ని ప్రారంభించారు. అక్కడనుండి కాలనీలో వెలసిన ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. అక్కడ ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కట్ట ప్రభాకర్, రేషన్ డీలర్ తోట శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రహరీగోడకు నిధులు మంజూరు


ఎమ్మెల్యేను కలిసిన భాగిర్తిపల్లి గ్రామస్తులు

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 8,ప్రభాతవార్త:** మండల పరిధి బాగిర్తిపల్లిలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి స్థలం లేకపోవడంతో సర్పంచి దయానంద్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ శివారులో ముస్లింల స్థలం ఉందని, వారితో మాట్లాడాలని అతను ఎమ్మెల్యేను కోరగా, పంచాయతీ భవనానికి స్థలం ఇవ్వాలని, ఎమ్మెల్యే అడుగగా వారు దానికి ప్రతిఫలంగా వారి కబ్రిస్థాన్ స్థలంకు ప్రహరీగోడ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇందుకు అంగీకరించిన ఎమ్మెల్యే రూ.10 లక్షల నిధుల మంజూరు పత్రాన్ని ఆదివారం భాగ్యనగరంలో వారికి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దయానంద్‌యాదవ్, పాలకవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**సదాశివపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన పేదలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులతో మెరుగైన వైద్యం అందుకునే అవకాశం ఉందని బిఆర్ఎస్ యువ నేత చింత సాయినాథ్ అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ పాలన సాగిస్తున్నారని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 31 మందికి రూ. 9,88,500 ఎల్‌ఓసిలను అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, చౌదరిప్రకాష్, గుండు రవి, కో-ఆప్షన్‌సభ్యులు కలీంపటేల్, నాయకులు మోబిన్‌నసీర్, రాజు పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్సులు అందజేత

**సదాశివపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** డ్రైవింగ్ లైసెన్సుల లేనిదే వాహనాలు తోలితే కలిగే కష్టనష్టాల పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీకి శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ యువ నేత చింత సాయినాథ్ అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్సులకు ధరఖాస్తులు చేసుకున్న వారికి చింత సాయినాథ్ డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరిఫొద్దీన్, ఎంపటిసి సభ్యులు సత్యానారాయణ, సునీత సుధాకర్, అల్లం లలిత సంతోష్‌గౌడ్, సర్పంచులు విజయలక్ష్మి, భాను ప్రకాష్, శ్రీహరి, నరేష్ గౌడ్, సలావుద్దీన్, శేఖర్, నాగేష్, సొసైటీ వైస్ చైర్మన్ పందు నాయక్, ఎఎంసి డైరెక్టర్‌లు కరుణాకర్, ఆరిఫ్, మాజీ ఎంపిటిసి సభ్యులు శివకుమార్, మాణయ్య, మాజీ సర్పంచ్ చంద్రన్న, మాణిక్, నాయకులు యాదగౌడ్, నబిసాబు, నర్సింలు, ప్రసాద గౌడ, శంకర్ అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## కారెక్కిన లక్ష్మీసాగర్ కాంగ్రెస్ నాయకులు


ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుకున్న కాంగ్రెస్ నాయకులు

**పుల్కల్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన నాయకులను ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో ఆయా పార్టీల నాయకులు చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రెడ్ కమిషన్ కార్పొరేషన్ చైర్మన్,మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె సంజీవయ్య, నాయకులు జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## 10 విద్యార్థులకు డిజిటల్ పాఠ్యపుస్తకాలు పంపిణీ

**న్యాల్‌కల్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్ధిలింగయ్యస్వామిలు పేర్కొన్నారు. ఆదివారం న్యాల్‌కల్‌లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ ప్రత్యేకంగా తయారు చేయించిన డిజిటల్ పాఠ్యపుస్తకా లను విద్యార్థులందరికి అందచేయనున్నారన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్దంగా విద్యను అందుకోవాలి

**-ఎఎస్‌ఓ తాలుకా అధికారి తారబాయి**

**మనూర్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్దంగా విద్యను అందుకుంటే భవిష్యత్తు బంగారుమయంగా ఉంటుందని సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ తాలుకా అధికారి బి.తారబాయి అన్నారు. ఆదివారం మనూర్‌లోని సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తారబాయి పలు సూచనలు చేశారు. విద్యార్థులు వసతి గృహ ఆవరణలో బోరును డ్రిల్ చేయించాలని వినతి చేశారు. కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.


వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న తారబాయి

# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

### తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు

**నర్సాపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ ఉపాధీ హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రైతు రక్షణ సమితి రాష్ట్రఅధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ శివారులోని జలహనుమాన్ ఆలయం వద్ద ఆయన మాట్లాడుతూ ఉపాధీహామీ కూలీలతో అవసరమున్న అన్ని వ్యవసాయా పనులకు సంబంధిత రైతు 50 శాతం ఖర్చు భరించే విధంగా వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు నిర్ణయించిన కనిష్టమద్దతు ధర లాబసాటిగా ఉండాలన్నారు. పంటల భీమా ప్రీమియం మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించి ఏ కారణం చేతనో, ఏదశలోగాని పంట నష్టం జరిగినప్పుడు రైతులకు నష్టాన్ని తక్కువ కాకుండా 30 రోజుల్లో పంట నష్ట పరిహారం చెల్లించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర జనాబాలో 50 శాతం పైగా వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నారు మన సమస్యలన్నిటికి కేంద్రంలో అధికారంలోకి వచ్చి ప్రమాణ స్వీకారం చేసిన రోజేరైతుల సమస్యలన్ని పరిష్కరిస్తు మొదటి సంతకం చేస్తామని మాట ఇచ్చిన పార్టీనే మనము గెలిపించుకోవాలని రైతులకు ఆయన పిలుపునిచ్చారు.అనంతరం తెలంగాణ రైతు రక్షణసమితి ఆధ్వర్యంలో ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పత్రాల యాదాగౌడ్, కోశాధికారి మాచునూరి శ్రీశైలంయాదవ్, సహాయ కార్యదర్శి అంతంగారి వెంకటేశం, జిల్లా గౌవర అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్యయాదవ్, ఉపాధ్యక్షులు సార శ్యాంసుందర్,వడ్ల సుధాకర్ చారి, మాణయ్య, కృష్ణ,మల్లేషం పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న పాకాల శ్రీహరిరావు తదితరులు